# మానస

'స్వాతి'

జీవితం ఎప్పుడూ మల్లెపూల రథం లాగానో, ప్రవహించే సెలయేరులాగానో వైవిధ్యం లేకుండా వుంటే బావుండదు. అప్పుడప్పుడూ ప్రతి మనిషికీ చిన్నచిన్న అగచాట్లు, అడ్డంకులు, అవమానాలు వస్తేనే ఒక చిన్న కదలిక, చైతన్యం వస్తుంది ఆ రోజు సరిగ్గా అదే జరిగింది నా విషయంలో 'మానస' అన్న మాటలు చక్కటి సరోవరంలో బండరాయిని విసిరినట్లయింది.

ఆ రోజు ఫస్ట్అవరు ఫైనల్ బియ్యే క్లాసు అయిపోవడానికి ఇంకో అయిదు నిముషాలుంది. లాస్ట్ వర్కింగ్‌డే ఇంకా నాల్గురోజులుంది. ఈ చివరి రోజుల్లో సామాన్యంగా స్టూడెంట్స్ రారు సరిగ్గా రోజూ కాలేజికి. చదువుకోవడానికని యిళ్ల దగ్గరే వుండిపోతారు. అంచేత నేను అన్నాను. 'రేపు ఇంకొక పద్యం చేద్దాము ఎంతమంది వచ్చినా సరే' అని. అది నేను చాల సరదాగా అన్నాను. అందరూ మామూలుగానే వున్నారు. 'మానస' మాత్రం వెంటనే అంది.


'మేడమ్! మీరు నన్నే అంటున్నారు. నేను క్లాసులకి సరిగా రాకపోయినా సరే, మీరు నన్ను అలా అనకూడదు.'

అంతవరకూ సరదాగా వున్న క్లాస్ రూమ్ వాతావరణం ఒక్కసారిగాగంభీరంగా, నిశ్శబ్దంగా అయిపోయింది. అందుకే మానస అన్న మాటలు చక్కటి సరోవరంలో బండరాయిని విసిరినట్లుందన్నాను.

నేను 'మానస'ని ఉద్దేశించి ఆ మాటలు అనలేదు. కాని తనే తనకి అన్వయించుకుంది అన్నా ఫరవాలేదు. కాని తను అన్న తీరులో చాల కోపం, నిర్లక్ష్యం ధ్వనించాయి. ఇలాంటిది ఇంతకు మునుపెన్నడు జరగలేదు. అమ్మాయిలందరూ అలా వుండిపోయారు. నాకు కూడ చిన్న షాక్ తిన్నట్లయింది. కొంచెం కోపం వచ్చింది గాని ఓర్పుతో 'మానస'ను ఏమీ అనలేదు. ఇంతలో బెల్ అవడంతో బయటికి వచ్చేశాను.

ఈ చిన్న సంఘటనతో నా మూడ్ అంతా పాడయింది. అమ్మాయిలెవ్వరూ సామాన్యంగా అలా నిర్లక్ష్యంగా జవాబుచెప్పరు. నేను ఆఫీస్ రూమువేపు వెళ్తున్నాను. ఇంతలో మానస క్లాస్‌మేట్సు రూప, సరోజ, సునీత నా దగ్గరకు వచ్చి, 'సారీ మేడమ్, మానస అన్న మాటలకి మా క్లాసందరి తరపున మేము క్షమాపణ చెప్పుకుంటున్నాం' అన్నారు.

'ఫరవాలేదుమీరేం బాధపడకండి. ఏదో పొరపాటున అనేసి వుంటుంది. తనని అలా వదిలేయండి. పెద్దగా పట్టించుకోవద్దు అన్నాను.




మధ్యాహ్నం సుమారు రెండున్నరకి బయల్దేరి స్టేషన్‌దగ్గర బస్సెక్కి యింటికి వెళ్తున్నాను. స్టేషన్ దగ్గర్నుంచి 'లాసన్స్‌బే' వరకు బస్సు ప్రయాణం ఒక కొత్త అనుభవం నాకు. ఈ మధ్యనే ఈ వైపు బస్సులో వెళ్తున్నాను. బస్ ఆ టైములో రష్‌గా వుండదు.

అలాంటప్పుడు బస్‌లో కూచుని, ఆసిల్ మెట్ట రోడ్డుమీదుగా వెళ్తుంటే, అటు, ఇటు వున్న యిళ్లను చూడడం నాకు అలవాటయింది. నాకు చాల యిష్టం కూడాను. బస్ ఆసిల్‌మెట్ట ఎక్కుతోంది. అన్నీ అందమైన యిళ్లు, గార్డెన్స్, ఒక్కో యిల్లు ఒక్కో అందం, లావణ్యా ముఖర్జీ యిల్లు, రంగు రంగుల బోగన్ విలియాలు, సంపత్ వినాయకుడి గుడి ఎవరో దోవన వెళ్తున్నవాళ్లు దణ్ణం పెట్టుకుంటున్నారు. అవన్నీ దాటి బస్ ఒకచోట ఆగింది. 'చెకింగ్' గామాల్ను, ఆపక్కనే చిన్న కిళ్లీకొట్టు, అవతలగా చిన్న యిల్లు. చిన్నదంటే ఆ లైనులో భవంతులతో పోలిస్తే చాల చిన్నదనమాట. ఇంటికి ముందుగా వున్న చోటులో రకరకాల మందారాలు, ఒక పక్కన కొబ్బరిచెట్లు. అలా ఆ తోటని చూస్తూ ఆ యింట్లో వుండే మనుషుల్ని గురించి నేను తరచుగ ఊహాగానాలు చేస్తుంటాను.

ఎప్పుడు కనిపించినా నవ్వుతూ వుంటుంది. అటువంటి 'మానస' సడెన్‌గా ఈ రోజు ఎందుకింత నిర్లక్ష్యంగా నాతో మాట్లాడిందో అర్థం కాలేదు. అందులోనూ, నేనెప్పుడూ తనని క్లాసులెగ్గొడుతున్నావని అడగలేదు.

తప్పు తనదే. పైగా నిర్లక్ష్యంగా, పరుషంగా మాట్లాడుతోంది. నేను చాలా ఓర్పుగ వూరుకున్నాను. అయినా ఎందుకో మనసంతా చాల చికాకుగ వుంది. ఇలా దోవపొడుగునా ఆలోచిస్తూనే వున్నాను.

సడెన్‌గా ఆలోచనల్లోంచి బయటికి వచ్చిచూస్తే బస్సుచాలా దూరం వచ్చేసింది. తరువాత స్టాపులో దిగి యిల్లు చేరుకున్నాను. యింటికి వెళ్లాక కూడ ఇదే ఆలోచన, మానస ఇలా ఎదిరించినందుకు నేనెందుకు బాధపడుతున్నాను? నాకే తెలియదు బహుశ నన్ను నిర్లక్ష్యం చేసినందుకు అయివుంటుంది. పిల్లలు తల్లిదండ్రుల్ని ఎదిరిస్తే ఎంత బాధ పడతారు? ఇంచుమించు అలాంటిదే నా బాధ కూడ ఇంతవరకూ నాక్లాసే. కాని నిన్నటి సంఘటన తరువాత ఎందుకో బాగుండలేదు. క్లాసుకెళ్లాలన్న ఉత్సాహమే లేదు. కాలేజిలోకి అడుగు పెట్టగానే ఆఫీసుదగ్గర్నుంచి లోపలి బిల్డింగులోకి నడచివెళ్లాలి వరండాలోంచి. ఆఫీసుకెదురుగా నాలుగు పక్కలా బిల్డింగు, మధ్యలో చతురస్రాకారంలో పెద్ద గార్డెన్. ఈ గార్డెన్ నాకు చాల యిష్టం. ఒక్కోరోజు క్లాసులేనపుడు దాదాపు ఒక గంటసేపు గార్డెన్‌లోనే తిరుగుతాను. రోజూ పొద్దున్నే కనీసం అయిదు నిమిషాలయినా అక్కడ ఆగుతాను. నవంబర్‌నించి మార్చి వరకు పువ్వులు మరీ ఎక్కువగా వుంటాయి. గోడలమీదకి పాకిన తీగెల నిండా ఆరంజి పూలు గుత్తులు గుత్తులుగా వేళ్లాడుతున్నాయి ఒక పక్క అంతా రకరకాల గులాబీలు, డాలియాలు, బంతిపూలు, ఏవేవో పసుపుపచ్చని పూలు, రంగురంగుల మందారాలు, మెట్ట తామరలు, బోగన్ విలియాలు, రకరకాల క్రోటన్సు, వీటన్నిటికీ ఆ చివర్న మూడో,

రీతిక శీర్షిక యువతకై ప్రత్యేకించిన శీర్షిక. యువకవులు, కథకులు అనేకమంది తమ కథలను, కవితలను 'ఆహ్వానం' పత్రికకు పంపుతున్నారు. వారిని ప్రోత్సాహించేందుకై రీతిక శీర్షికలో క్రొత్తకవులకు, కథకులకు కొన్ని పేజీలు కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వినియోగించుకోదలచిన యువతరం తమ కథలను, కవితలను సామాజిక అవగాహన కొరవడకుండా సంక్షిప్తంగా రాసి పంపితే ప్రచురిస్తాం. — ఎడిటర్

కాని ఆ రోజు 'మానస' గురించి ఆలోచిస్తున్నాను. మానస మూడేళ్లనించీ నా స్టూడెంట్, గుండ్రటిమొహం, మెరిసే కళ్లు, నల్లగా వున్నా చక్కటి కళగల మొహం. బియ్యే ఫస్టియరులో వరసగా కొన్నిరోజులు కాలేజికి రాలేదు. ఒకసారి కరాచీ స్టోరు దగ్గర కనిపిస్తే అడిగాను. ఏదో జ్వరం వచ్చి చాలారోజులు రాలేదని చెప్పింది. తరచుగా క్లాసులో అటెండెన్సు చెప్పడం మర్చిపోయేది. అప్పుడప్పుడూ అనేదాన్ని కూడాను.

'ఏమిటి ఎప్పుడూ పరధ్యానంగా వుంటావు.' అని.

జవాబుగా నవ్వేసేది. ఆ మానస యిప్పుడు సెకండియరు దాటి, ఫైనలియరుకి వచ్చింది. ఇంకో నెలరోజుల్లో కాలేజి చదువయిపోతుంది కూడాను.

చివరిరోజుల్లో చాలమంది స్టూడెంట్స్ సరిగారారు. కాని మానస దాదాపు ఈ సంవత్సరమంతా క్లాసులకి సరిగా రాలేదు. అలాగని తెలివిలేనిదేమి కాదు. బాగానే చదువుతుంది. ఫస్టవరు క్లాసయితే తప్పకుండా ఎప్పుడూ లేటుగానే వస్తుంది. ఎక్కడ మా అమ్మాయి నన్నెదిరించలేదు. రేపు ఎలా వుంటుందో? మానస కూడ వాళ్ల అమ్మ, నాన్నని ఎదిరించి వుండకపోవచ్చు. కాని కాలేజిలో ఇవాళ నన్నెందుకు ఎదిరించింది? పిల్లలు క్లాసులకి రాకపోతే టీచరుకి కూడ బాధ వుంటుందన్న విషయాన్ని వాళ్లెందుకు గమనించరు? అసలు తన మనసులో వున్నదేమిటి? నేనంటే యిష్టం లేదా? అలాంటిదేమీ కాదు. ఎప్పుడూ బాగానే వుంటుందే తన తోటి!

ప్రతివ్యక్తికీ మరోమనిషి హృదయపు లోతుల్లో ఏముందో తెలుసుకునే శక్తి వుంటే ఎంత బాగుణ్ణు! అనుకున్నాను. మళ్లీ వెంటనే 'వద్దు తెలిస్తేనే ఎక్కువ ప్రమాదం. తెలిస్తే మనసుకి బాధ మరీ ఎక్కువ. పోనీలే పాపం. ఏదో చిన్నపిల్ల. ఏదో పారపాటున అనివుంటుంది.' అని నాకు నేనే ఎంత చెప్పుకున్నా, నాకెందుకో నచ్చడం లేదు. మానస మీద కొంచెం కోపంగా వుంది. అలా ఆలోచిస్తూనే నిద్రపోయాను.

మర్నాడు పొద్దున్నే కాలేజీకి వెళ్లాను, మళ్లీ తొమ్మదిగంటలకి ఫస్టవరు ఫైనలియరు నాలుగో కొబ్బరిచెట్లు, వాటి ఆకుల నీడ ఈ చెట్లమీద పడుతూ, ఒక వింత అందాన్నిస్తున్నాయి.

ఆ రోజు కూడా గార్డెన్ దగ్గర ఒక్కక్షణం ఆగాను. ఇటుతిరిగి చూస్తే మానస! అక్కడ వరండాలో బెంచీమీద కూచుంది. నన్ను చూడగానే లేచి నిల్చుంది. అంత తొందరగా మానస కాలేజికి రావడం పెద్దవిచిత్రం! వెంటనే నా కర్థమయింది. అంటే నాతో ఏదో మాట్లాడాలన్నమాట. ఏం చెబుతుందో! సరే ముందుకి నడిచాను. మానస విష్‌చేసి చెబుతోంది 'నిన్న నేను మీతో అలా మాట్లాడినందుకు సారీ మేడమ్! నేనెప్పుడూ అలా నిర్లక్ష్యంగా మాట్లాడలేదు ఇంతవరకు. ఐయామ్ వెరీ వెరీ సారీ మేడమ్!' అంది. ఆ అమ్మాయి మొహంలో అమాయకత్వం, కళ్లల్లో నీళ్లు నాకు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

అదేదో నా కంటినీరు తుడవడానికి చెబుతున్న క్షమాపణ కాదు. అది తన హృదయం లోతుల్లోంచి వచ్చిందని తెలు


అంతర్జాతీయఖ్యాతి నార్జించు కొన్న తెలుగు కథ ఈనాడు వ్యాపార విలువలకు బలైపోతున్నదని, మంచి కథలకు కొరత ఏర్పడుతున్నదని కథకులు కథా వేదికల--- వారు గొడవపెట్టేస్తున్నారు. నిజమే కావచ్చు. కానీ కథకులు ఆర్థిక ప్రలోభాలకు, అర్థం పర్థం లేని ప్రచా రకాంక్షకు అమ్ముడుపోకుండాతమ నిజాయితీని నిలుపుకుంటూ సమాజం పట్ల ఆర్తితో, అవగాహనతో రాసే కథకులకథలకు'ఆహ్వానం' పలికే పత్రికలు లేకపో లేదనే విషయం ముందు గుర్తించి, ఇటువంటి పత్రికలకు తమ సహకారం అందించటం ద్వారా తమవంతు బాధ్యతను నిర్వర్తించమని కోరుతున్నాం.

స్తోంది. నన్ననంతా తను చాల బాధపడిందనమాట. నా మనసంతా ఒక్కక్షణం ఏదో చెప్పలేని అనుభూతితో, నిండిపోయింది.

'ఫరవాలేదులే. చిన్నపిల్లవి. ఏదో పొరపాటున అనేశావు' అని మానస భుజం తట్టాను.

ఇంతలో మానస తన బాగ్‌లోంచి ఒక అందమైన ఎఱ్ఱటి గులాబీని తీసి యిచ్చింది. దానికి సన్నటికాడ. నాలుగైదు ఆకులు. వీటిని ఎంతో ఆర్టిస్టిక్‌గా ప్లాస్టిక్ పేపర్‌లో చుట్టింది. ఎంతో ప్రేమతో, అభిమానంతో దాన్ని నా చేతికిచ్చింది. ఆ గులాబీపువ్వులో తన అందమైన హృదయాన్ని మానస నాకిచ్చినట్లనిపించింది. ఆ క్షణం నాలో ఏదో తృప్తి, సంతోషం, ఎన్నో భావాలు కలిసిపోయి, ఆనందబాష్పాలతో నా కళ్లు తడిసిపోయాయి.

మానస యిచ్చిన గులాబీని తీసుకుని, యింక ఆరోజు గార్డెన్ సంగతి మర్చిపోయి స్టాఫ్‌రూమ్‌కేసి వెళ్లిపోయాను. ఈ చిన్న సంఘటనతో మానస నా మనసులో అచంచలమైన ముద్రవేసింది. నన్నెదిరించిందని నిన్నంతా నేను తనమీద కొంచెం కోపగించుకున్నాను. కాని తను! నా గురించి ఎంత మంచిగా, గౌరవంతో ఆలోచించింది! తన తప్పు తెలుసుకుని ఆ అమ్మాయి పడిన ఆవేదన నాకిప్పుడు బాగా అర్థమవుతోంది. ఆ రోజు క్లాసులో మానసని చూసినప్పుడు ఎంతగానో ఎదిగిపోయినట్లనిపించింది.







PH.76199

M. SRINIVASULU
Branch Manager

# శ్రీ కల్పతరు హౌసింగ్ (ప్రై) లిమిటెడ్

(సులభ వాయిదాల పద్ధతిలో ఇండ్ల స్థలములకు సంప్రదించగలరు)

* విజయవాడ, గుంటూరు జాతీయ రహదారిని అనుకొని పెద్దకాకాని వద్ద
* విజయవాడ, హైద్రాబాద్ జాతీయ రహదారిని అనుకొని రాయనపాడు, గొల్లపూడి వద్ద మా ప్లాటులు కలవు.

మరియు

* విజయవాడ, హైద్రాబాద్ జాతీయ రహదారిని అనుకొని అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద మా ప్లాటులు లభించును.

ఇతర వివరములకు ఈక్రింది చిరునామాలతో సంప్రదించగలరు.

*Head Office :*
D.No.:11-4-184,
IInd Floor,
M.R.S.Buildings,
Naaz Centre, Guntur-1.
Ph : 24989

*Branch Office :*
D.No.:27-1-31,
IInd Floor, Eluru Rd.,
Governorpet,
Vijayawada-2.
Ph : 73911, 76199

*Branch Office :*
D.No.:5-9-189/190-13
IIIrd Floor,
Methodist Complex,
Abids, Hyderabad-1.
Ph : 202002